నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




హుజూర్‌నగర్‌లో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, నాయకులు

## నేడు కృష్ణపట్టెకు
# జల నేత కేసీఆర్



- హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో బహిరంగ సభలు
- ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- సభలకు ఏర్పాట్లు పూర్తి.. భారీగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం
- గులాబీమయమైన ఆయా పట్టణాలు

7లో..

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని కృష్ణపట్టెలో పర్యటించేందుకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మూడు చోట్ల జరిగే బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. సభలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, రమావత్ రవీంద్రకుమార్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభలకు తరలి వచ్చేందుకు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో ఆయా పట్టణాలు గులాబీమయమయ్యాయి. కాగా, నేడు జరుగనున్న సభలతో ఉమ్మడి జిల్లా పరిధిలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రచారం పూర్తి కానుంది.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)*

## అభివృద్ధికి కేరాఫ్
# హుజూర్‌నగర్

**నాలుగేండ్లలో రూ.4వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**

- రూ.1,639 కోట్లతో లిఫ్టులు..
- 27కోట్లతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం
- మన ఊరు-మన బడికి రూ.16.81 కోట్లు
- రూ.58.82 కోట్లతో 126 చెరువులకు మరమ్మతులు
- అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి



పాలకవీడులో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవనం

సమైక్య పాలనలో కుంటుపడిన హుజూర్‌నగర్ నియోజకవర్గం స్వరాష్ట్రంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కృషితో నాలుగేండ్లలో రూ.4వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. రోడ్లు, వసతులు, సౌకర్యాలు మెరుగుపడి అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నది. రూ.1,639 కోట్లతో లిఫ్టులు, 27 కోట్ల రూపాయలతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. మిషన్ కాకతీయ ద్వారా 126 చెరువులను పునరుద్ధరించారు. దాంతో భూగర్భ జలాలు పెరుగడంతోపాటు చివరి ఆయకట్టుకు సైతం సాగునీరు అందుతున్నది. కాగా, గతంలో ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హయాంలో నియోజకవర్గ అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగింది.

*– నేరేడుచర్ల, అక్టోబర్ 30*

వివరాలు 5లో..

## సరిహద్దులో
# నిఘా కట్టుదిట్టం

3

- 24గంటల పాటు వాహన తనిఖీలు
- చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- కలెక్టరేట్‌లో కెమెరాల మానిటరింగ్



సూర్యాపేట కలెక్టరేట్‌లోని ఐటీ విభాగం నుంచి చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సిబ్బంది

అసెంబ్లీ ఎన్నికల వేళ అక్రమాలకు ఆస్కారం లేకుండా జిల్లా ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు నగదు, వస్తువులు, మద్యం, ప్రలోభాలకు గురి చేసే ఏ వస్తువూ రాకుండా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అక్కడ 24 గంటల పాటు ముమ్మర తనిఖీలు చేస్తుండగా.. ఏమరుపాటు ఉండొద్దని సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసి కలెక్టరేట్‌లో మానిటరింగ్ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుతోపాటు నల్లగొండ, జనగాం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సరిహద్దులుగా ఉండగా.. ఏడు చోట్ల అంతరాష్ట్ర, 8 చోట్ల అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

*– సూర్యాపేట, అక్టోబర్ 30*

## బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్తగా
# చెరుకు సుధాకర్

**ఆ పార్టీ నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల బాధ్యతలు**



- గతంలో పార్టీలో, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ నేత
- పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా : డాక్టర్ సుధాకర్

IVలో..